సాక్షి

# పీఎస్ ఇంజినీరింగ్ విద్యార్థిని ప్రతిభ



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రాష్ట్ర స్థాయి జుడో చాంపియన్ షిప్–2022 పోటీల్లో పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థిని కృష్ణవరపు అలేఖ్య ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ తెలిపారు. కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అలేఖ్యను కార్యదర్శి పీ లక్ష్మణస్వామి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతాంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.మణికంత, ఫిజికల్ డైరెక్టర్ విక్టర్‌జాన్సన్ పాల్గొన్నారు.

Date: 07/12/2022, Edition: Vijayawada (Vijayawada West), Page: 9
Source : https://epaper.sakshi.com/

# జూడో పోటీల్లో అలేఖ్యకు ద్వితీయ స్థానం



ప్రజాశక్తి-పనిటౌన్: కాకినాడ పి.ఆర్ గవర్నమెంట్ కళాశాలలో డిసెంబర్ 3,4 తేదిలలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ కాంపిటీషన్స్-2022 పోటీలలో విజయవాడ పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని తన సత్తాను చాటుకొని కళాశాల గౌరవాన్ని చాటి చెప్పింది. ఆసిఇ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ కప్పవరపు అలేఖ్య రాష్ట్ర స్థాయిలో (-78 వెయిట్ కేటగిరిలో) ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం విద్యార్థినిని అభినందన కార్యక్రమం నిర్వహించారు. అలేఖ్యను కళాశాల యాజమాన్యం, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ పి.లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ డాక్టరు జె.లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పతాంజలి శాస్త్రి , కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ యస్.మణికంఠ, ఫిజికల్ డైరెక్టర్ యం.విక్టర్ జాన్సన్ తదితరులు అభినందించారు.

ఈనాడు
epaper.eenadu.net

# జూడో పోటీల్లో ప్రతిభ



అలేఖ్యను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తదితరులు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్ పోటీలలో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభను చాటి ద్వితీయ స్థానం కైవసం చేసుకుందని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈనెల 3, 4వ తేదీల్లో కాకినాడలోని పీఆర్ ప్రభుత్వ కళాశాలలో జూనియర్ కేటగిరీ మెన్ అండ్ ఉమెన్ పోటీలను నిర్వహించారని వివరించారు. ఆ పోటీల్లో విజయం సాధించిన అలేఖ్యను కళాశాలలో మంగళవారం అభినందించినట్లు పేర్కొన్నారు. అలేఖ్యను కళాశాల కార్యదర్శి పి. లక్ష్మణస్వామి, వైస్ ప్రిన్సిపల్ పతాంజలి శాస్త్రి, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఎస్. మణికంఠ, కళాశాల క్రీడా విభాగాధిపతి ఎం. విక్టర్ జాన్సన్ అభినందించారు.



విద్యార్థిని మౌనికతో కార్పొరేటరు రత్నకుమారి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రమణ, పీఈటీ సురేష్.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపికైన జీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని బి. మౌనికను స్థానిక కార్పొరేటరు రత్నకుమారి మంగళవారం అభినందించారు. ఇటీవల గుడివాడలో నిర్వహించిన పోటీల్లో అండర్ 14 విభాగంలో 400 మీటర్ల అథ్లెటిక్ పోటీల్లో మౌనిక ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించింది. ఆమెకు అవసరమైన స్పోర్ట్స్ కిట్‌ను అందజేస్తామని కార్పొరేటరు రత్నకుమారి ప్రకటించారు. అవసరమైన పోషకాహారాన్ని కూడా వారికి అందించేందుకు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రమణ, పీఈటీ సురేష్ పాల్గొన్నారు.

Date : 07/12/2022 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :


MISSION
Principal

# యోగాలో సత్య ప్రసాద్ ప్రతిభ

పటమట (విజయవాడ పశ్చిమ): రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో తమ విద్యార్థి అద్భుతమైన ప్రతిభ కనబరిచి పలు బహుమతులను సాధించినట్లు పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ తెలిపారు. ఇటీవల యోగాసాన స్పోర్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ సంస్థ పీబీ సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలను నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో కళాశాల పక్షాన ఈసీఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి.సత్యప్రసాద్ హాజరైనట్లు తెలిపారు. ఆర్టిస్టిక్ సోలో పోటీల్లో ప్రథమ బహుమతిని, ట్రెడిషనల్ యోగాలో రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతిని సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహుమతులను సాధించిన సత్యప్రసాద్‌ను, విద్యార్థిని తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ విక్టర్ జాన్సన్‌ను కళాశాల కార్యదర్శి పి. లక్ష్మణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ పతంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్. మణికంఠ అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యజమాన్యం

సాక్షి
విజయవాడ సిటీ
Thu, 13 October 2022
https://epaper.sakshi.com/c/70504033

ABN ఆంధ్రజ్యోతి


సత్యప్రసాద్ రాజును అభినందిస్తున్న పొట్టి శ్రీరాములు కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

# సత్యప్రసాద్ రాజుకు అభినందనలు

**వన్‌టౌన్, అక్టోబరు 12**: ఇటీవల సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో రెండవ రాష్ట్ర స్థాయి యోగాసనాల పోటీలలో ఆర్టిస్టిక్ సోలోలో ప్రథమ బహుమతి, సంప్రదాయ యోగాలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి పొందిన తమ కళాశాలకు చెందిన సత్యప్రసాద్‌రాజును బుధవారం పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు అభినందించారు. కళాశాల ఛాంబర్‌లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ పతంజలి శాస్త్రి, ప్లేస్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ ఎస్ మణికంఠ ఫిజికల్‌డైరక్టర్ ఎం విక్టర్ జాన్సన్‌లు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, యోగాసనాలు చిన్నలకు, పెద్దలకు ఆరోగ్య పరంగా మంచివని తెలిపారు ప్రసాదరాజు ప్రతిభను అభినందించారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

Date: 13/10/2022, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

# పొట్టి శ్రీరాములు కళాశాల విద్యార్థి ప్రతిభ



ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఈ.సి.ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి. సత్యప్రసాద్ రాజా ఇటీవల జరిగిన యోగాసనాల పోటీలలో ప్రథమ స్థానం సాధించి తన ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల ఆవరణలో యాజమాన్యం సత్యప్రసాద్ రాజాకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ పి.లక్ష్మణ స్వామి, ప్రిన్సిపాల్ డా. కె లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ.పతాంజలి శాస్త్రి, కళాశాల ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ డా. యస్. మణికంఠ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ యం. విక్టర్ జాన్సన్‌లు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల ఈ.సి.ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి. సత్యప్రసాద్ రాజా అక్టోబర్ 7వ తేదీ నుండి 9 వరకు వి.వి. సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి యోగాసనాల చాంపియన్‌షిప్ పోటీలలో ఆర్టిస్టిక్ సోలో పోటీల్లో ప్రథమ బహుమతిని మరియు ట్రెడిషనల్ యోగాలో రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సత్యప్రసాద్ రాజాకు కళాశాల యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఈనాడు
epaper.eenadu.net

# యోగా పోటీల్లో ప్రతిభ

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు ప్రిన్సిపల్ జె.లక్ష్మీనారాయణ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో విశాఖ యోగా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన 47వ ఏపీ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో తమ కళాశాల విద్యార్థి పి.సత్యప్రసాద్‌రాజు పోటీలో పాల్గొని ప్రథమంగా నిలిచాడన్నారు. 2023 జనవరిలో పూణేలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సత్యప్రసాద్‌రాజును, తీర్చిదిద్దిన పీడీ విక్టర్ జాన్సన్‌ను కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి, అధ్యాపకులు అభినందించారు.



సత్యప్రసాద్‌రాజును అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు

Date : 18/11/2022 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## విద్యార్థికి అభినందన



యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. అక్టోబరు 7 నుంచి 9వ తేదీ వరకు పీబీ.సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన 2వ రాష్ట్రస్థాయి యోగాసనాల చాంపియన్‌షిప్ పోటీల్లో బహుమతులు సాధించిన తమ కళాశాల ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పి.సత్యప్రసాద్‌రాజుకు అభినందన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. యోగాసనాలు చిన్నా, పెద్దా తేడా లేకుండా చేస్తే మంచిదన్నారు. కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి, వైస్ ప్రిన్సిపల్ పతంజలి శాస్త్రి, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఎస్.మణికంఠ, పీడీ ఎం.విక్టర్‌జాన్సన్ విద్యార్థిని అభినందించారు.

- చిట్టినగర్, న్యూస్‌టుడే

Date : 13/10/2022 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo :

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# యోగా పోటీల్లో పొట్టి శ్రీరాములు విద్యార్థి ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ

వన్‌టౌన్ : నగరంలోని పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో విశాఖ యోగా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన 47వ ఏపీ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో తమ కళాశాల విద్యార్థి పీ సత్యప్రసాద్‌రాజు హజరై పోటీలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన తమ విద్యార్థి జనవరిలో పుణేలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్‌రాజును, అతనని తీర్చిదిద్దిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జాన్సన్‌ను కళాశాల కార్యదర్శి పీ లక్ష్మణస్వామి అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పతాంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

Date: 18/11/2022, Edition: Vijayawada, Page: 11
Source : https://epaper.prabhanews.com/

సాక్షి

# యోగా పోటీల్లో పొట్టి శ్రీరాములు విద్యార్థి ప్రతిభ



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నగరంలోని పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో విశాఖ యోగా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన 47వ ఏపీ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో తమ కళాశాల విద్యార్థి పి.సత్యప్రసాద్‌రాజు పాల్గొని మొదటి స్థానాన్ని కై వసం చేసుకున్నారన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన తమ విద్యార్థి జనవరిలో పుణేలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్‌రాజును, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జాన్సన్‌ను కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతాంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

Date: 18/11/2022, Edition: Vijayawada (Vijayawada West), Page: 9
Source : https://epaper.sakshi.com/



# యోగా పోటీల్లో సత్యప్రసాద్ ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలోని పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. లక్ష్మీనారాయణ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో విశాఖ యోగా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన 47వ ఏపీ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో తమ కళాశాల విద్యార్థి పీ. సత్యప్రసాద్‌రాజు హాజరై పోటీల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన తమ విద్యార్థి జనవరిలో పూణేలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ రాజును, అతన్ని తీర్చిదిద్దిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జాన్సన్‌ను కళాశాల కార్యదర్శి పీ. లక్ష్మణస్వామి అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతాంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# పీఎస్ఆర్‌కి రాష్ట్రస్థాయి జూడోలో ద్వితీయస్థానం

వన్‌టౌన్, డిసెంబర్ 6 (ప్రభ న్యూస్): నగర వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జున రావు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన కృష్ణవరపు అలేఖ్య రాష్ట్ర స్థాయి జూడోపోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే. లక్ష్మీనారాయణ తెలిపారు. 3, 4 తేదీల్లో కాకినాడలోని పిఆర్ గవర్నమెంట్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో ఈసిఈ విభాగంలో ద్వితీయ యేడాది చదువుతున్న విద్యార్థిని అలేఖ్య ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. విద్యార్థినిని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి. లక్ష్మణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలి తదితరులు అభినందించారు.



విజేతను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

Date: 07/12/2022, Edition: Vijayawada, Page: 15
Source : https://epaper.prabhanews.com/

ABN ఆంధ్రజ్యోతి

# యోగాసన పోటీల్లో రాజుకు ప్రథమ స్థానం

వన్‌టౌన్ : రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ విద్యార్థి సత్యప్రసాద్ రాజుకు ప్రథమస్థానం లభించింది. గురువారం కళాశాల చాంబర్‌లో అతడిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సత్యప్రసాద్ రాజు జనవరిలో పూణేలో జరగనున్న జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జాన్సన్‌ను, కార్యదర్శి పి.లక్ష్మణస్వామి, సత్యప్రసాద్‌రాజును అభినందించారు. వైస్‌ప్రిన్సిపాల్ పతంజలి శాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.మణికంఠ పాల్గొన్నారు.

Date: 18/11/2022, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 14
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి
అమరావతి
గురువారం । 17 । మార్చి । 2022

# ఉత్సాహంగా జూడో టోర్నీ

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ కాకినాడ అంతర్ కళాశాలల జూడో మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంట్, విశ్వవిద్యాలయ టీం ఎంపిక కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్‌టీయూ క్రీడా విభాగ కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్ పోటీలను ప్రారంభించారు. మిక్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన క్రీడా విభాగాధిపతి ఎన్.శౌరయ్య, కృష్ణాజిల్లా క్రీడా విభాగానికి చెందిన జూడో కోచ్ శ్రీనులు పోటీలను పర్యవేక్షించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు జరిగాయి.

**యూనివర్సిటీ టీం ఎంపిక..**

ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఆర్. అజయ్ (అండర్ 90 కేజీ), పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన పి. జోజేష్ (అండర్ 81 కేజీ), బీఎస్ఎన్ఆర్ సత్యనారాయణ (అండర్ 100 కేజీ)లు విశ్వవిద్యాలయం టీంకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 25 నుంచి కాన్పూర్ ఛత్రపతి సాహుజీ మహరాజ్ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా యునివర్సిటీ పోటీలకు హాజరవుతారని డాక్టర్ శ్యామ్‌కుమార్ చెప్పారు. విజేతలకు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, రావూరి సుబ్బారావు, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ బహుమతులు అందించారు.



జేఎన్‌టీయూ జూడో టీంకు ఎంపికైన విద్యార్థులు

# విజయవాడ సిటీ

● తూర్పు ● సెంట్రల్ ● పశ్చిమ

ఆంధ్రజ్యోతి 7

● గురువారం

17 మార్చి 2022

www.andhrajyothy.com




జేఎన్‌టీయూ జూడో టీం

## జేఎన్‌టీయూ జూడో టీం ఎంపిక

**వన్‌టౌన్, మార్చి 16 :** పొట్టి శ్రీరాములు, చలువాది మల్లిఖార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ వర్సిటీ (జేఎన్‌టీయు) అంతర్ కళాశాలల జుడో టీం ఎంపికల్లో జేఎన్‌టీయు టీం ఎంపికయింది. ఎన్‌ఆర్‌ఐ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఆర్ అజయ్ (అండర్ 90 కిలోలు), పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన పీ.జోజేష్ (అండర్ 81 కిలోలు), బీఎస్ఎన్ఆర్ సత్యనారాయణ (అండర్ 100 కిలోలు) విశ్వవిద్యాలయ టీమ్‌గా ఎంపికయ్యారు. జేఎన్‌టీయూ క్రీడావిభాగ కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. జిల్లా జూడో కోచ్ శ్రీను, మిక్ ఇంజనీరింగ్ కాలేజి క్రీడా విభాగాధిపతి ఎన్ శౌరయ్య పర్యవేక్షించారు. ఈనెల 25న కాన్పూర్ ఛత్రపతి సాహూజీ మహారాజ్ వర్సిటీలో జరగనున్న జాతీయ పోటీలో టీమ్ పాల్గొంటుంది. టీమ్‌కు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలువాది మల్లిఖార్జునరావు, రావూరి సుబ్బారావు, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ క్రీడావిభాగాధిపతి ఎం.విక్టర్ అభినందించారు.

ఈనాడు

విజయవాడ పశ్చిమ

గురువారం మార్చి 17, 2022

## జూడో పోటీలకు జేఎన్‌టీయూ(కె) పురుషుల జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం జేఎన్‌టీయూ(కాకినాడ) అంతర్ కళాశాలల స్త్రీ, పురుషుల జూడో పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారని ప్రిన్సిపల్, పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ డాక్టర్ కేవీఎస్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభగల క్రీడాకారులను వర్సిటీ జట్టుకు ఎంపిక చేశామన్నారు. ఎంపికైన వారు ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు కాన్పూర్‌లోని ఛత్రపతి సాహోజీ మహరాజ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగే అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల జూడో ఛాంపియన్‌షిప్‌లో తలపడతారన్నారు. కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి రావూరి సుబ్బారావు, అధ్యక్షుడు చలువాది మల్లికార్జునరావు, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికకు పరిశీలకునిగా వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్, ఎన్.శౌరయ్య (పీడీ, మిక్ కళాశాల, కంచికచర్ల), ఇ.శ్రీను (కోచ్, డీఎస్ఏ, కృష్ణా) వ్యవహరించారు. ఎంపికైన వారి వివరాలు. ❖ 90 కిలోల విభాగంలో ఆర్.అజయ్ (ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల, ఆగిరిపల్లి), 81 కిలోలు- పి.జోజేష్, 100కిలోలు- పీఎస్ఎన్ఆర్ సత్యనారాయణ (పొట్టి శ్రీరాములు, చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల, విజయవాడ).